# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 103 బుధవారం 14-01-2026 పేజీలు : 4 వెల : 4/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## వేగం కన్నా ప్రాణం ముఖ్యం - జిల్లా ఎస్పీ.డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్...





- ట్రాఫిక్ రూల్స్ భయం వలన కాదు బాధ్యత తో పాటించాలి...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా:-

సేవ్ లైఫ్

సేవ్ ఫ్యామిలీ

సేవ్ సొసైటీ"కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో రోడ్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్ సేఫ్టీ అంటే కేవలం ట్రాఫిక్ నియమాలను భయం వలన పాటించడం కాదు , బాధ్యతాయుతంగా ఇది మన జీవితాలను కాపాడుకోవడం కోసం, కుటుంబం సురక్ష, సమాజ భవిష్యత్ గురించి. ఒక రోడ్ యాక్సిడెంట్ జరిగినప్పుడు ఆ సంఘటన జీవితం మొత్తం మరచిపోలేము, ఆ రోడ్ యాక్సిడెంట్ ఒక క్షణంలో జరుగుతుంది కానీ దాని ప్రభావం కుటుంబం పై జీవితకాలం ఉండిపోతుంది. ఈ రోడ్ యాక్సిడెంట్లకు ముఖ్య కారణాలు అతివేగం, తాగి వాహనం నడపడం, హెల్మెట్ / సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం, మొబైల్ లో మాట్లాడుతూ వాహనం నడపడం, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం. ఈ చిన్న చిన్న తప్పులే ఒక పెద్ద ప్రమాదాలుగా మారుతాయని, హెల్మెట్/సీట్ బెల్ట్ పెట్టుకోవడం మన కష్టం అనిపించొచ్చు కానీ అది మన జీవితాన్ని కాపాడుతుందని తెలిపారు. అలాగే ఒక రోడ్ యాక్సిడెంట్ వల్ల ఒక వ్యక్తి చనిపోతే ఆ వ్యక్తి కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని ఆ వ్యక్తి లేని బాధలను ఆ కుటుంబానికి ఎవరు తీర్చే లేరని తెలిపారు.

రోడ్ సేఫ్టీ అంటే పోలీసుల బాధ్యత మాత్రమే కాదు మనందరి బాధ్యత అని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకి రోడ్ సేఫ్టీ గురించి నేర్పించాలి. ఏదైనా యాక్సిడెంట్ జరిగిన తర్వాత బాధపడడం కాదు యాక్సిడెంట్ జరగకుండా చూసుకోవాలని తెలిపారు. మనందరి లక్ష్యం ఒకటే బాధ్యతాయుతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించడమని సూచించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి. ఎన్.వెంకటేశ్వర్లు, ఆర్టీసీ డిపో మేనేజర్ యాదయ్య, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, గాయత్రి హాస్పిటల్ ఆర్థోపెడిక్ ఇమ్రాన్, డీఎస్పీ బుర్రి శ్రీనివాస్, సిఐలు కనకయ్య, ఉపేందర్ రావ్,అశోక్ రెడ్డి మరియు రోడ్డు ప్రమాదంలో గాయపడిన/ ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సహవాస కూడిక విజయవంతం..



కల్వకుర్తి పట్టణంలోని జీసస్ బ్లెస్సింగ్ చర్చ్ నందు సేవకుల సహవాస కూడిక విజయవంతం..

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి:-

మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని జీజస్ బ్లెస్సింగ్ చర్చ్ నందు ప్రెసిడెంట్ జాన్ రామస్వామి. జర్నల్ సెక్రెటరీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గంలోని మండలాల నుండి పాస్టర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సాహసం ఏర్పాటు చేయడానికి గల కారణం పాస్టర్ జాన్ రామస్వామి మాట్లాడుతూ.... దేశ రాష్ట్ర నాయకులు అధికారులు ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రభువుకు ప్రార్ధన జరిపించినారు. క్రైస్తవ సమాజమంతా లోక క్షేమం కొరకు ప్రార్థించాలి అని ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడారు. ఈ సహవాసంలో రెవరెండ్ జి లూకాస్. పాస్టర్ బర్నబాస్. పాస్టర్ సత్యానందం. పాస్టర్ జాన్సన్. పాస్టర్ రాజేష్. పాస్టర్ ఇర్మియ. పాస్టర్ రెవరెండ్ జయరాజు. పాస్టర్ ఎలీషా. పాస్టర్ తిమోతి. పాస్టర్ ప్రకాష్. పాస్టర్ ఎల్లయ్య. పాస్టర్ విజయ్. పాస్టర్ ప్రేమ్ రాజ్. పాస్టర్ మార్క్ రాజ్. తదితర సేవకులందరూ పాల్గొన్నారు.

## నకిలీ పత్రాలతో భూమి కాచేసిన వారిపై చర్యలు తీసుకోండి....



క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి వెల్దండ:-

ప్రభుత్వం ఏదైనా ప్రజలకు న్యాయం ఎక్కడ ఉంది అనే అంశం ప్రశ్నగా మిగిలింది ఉదాహరణకు ఈ విషయం చూస్తేనే అర్థమవుతుంది తేట తెల్లగా తాతల కాలం నుండి ఉన్న భూమికి నకిలీ ధ్రువీకరణ పత్రాలు, సబ్ సర్వే నెంబర్లు సృష్టించి భూమి కాచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామానికి చెందిన బాధితురాలు బాలమ్మ జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని సర్వే నెంబర్ 315/ఉ లో 2.24 ఎకరాలు, 311/ఉ ఏడు కుంటల భూమి 1953 నుండి మా తండ్రి పల్లె జంగయ్య పేరిట పట్టా ఉండి సాగు చేశారని ఆయన మరణానంతరం భూమిని మా సోదరుడు రామస్వామి సాగు చేస్తున్నారని వివరించారు. భూమి వివరాలు ధరణిలో సైతం నమోదయి ఉన్నాయని అట్టి భూమిని వారసత్వం కింద తన పేరిట మార్చాలని 2024లో తహసిల్దార్ కు తాను దరఖాస్తు చేసినట్లు చెప్పారు. అదే సమయంలో తమ సర్వే నెంబర్ల కు సబ్ సర్వే నెంబర్లు సృష్టించి తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇతరుల పేరిట మార్చార ని వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఆమె జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

## కనబడడం లేదు




కనబడడం లేదు ... విషయం: మిస్సింగ్ వ్యక్తి

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి తెలంగాణ:-

మహోదయులకు,

మా కుటుంబానికి సంబంధించిన వ్యక్తి వివరాలను మీ ప్రముఖ దినపత్రికలో మిస్సింగ్ వ్యక్తి ప్రకటనగా ద్వారా వినమ్రంగా కోరుతున్నాము.

వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:

పేరు : బెగారి ప్రభాకర్

తండ్రి పేరు : బెగారినర్సింలు

వయస్సు : 30 సంవత్సరాలు

గ్రామం : సింగాపురం

మండలం : శంకర్‌పల్లి

పైన పేర్కొన్న వ్యక్తి గత సోమవారం సాయంత్రం (తేదీ: 05-01-2026) నుండి కనిపించకుండా పోయారు. ఇప్పటివరకు ఎలాంటి సమాచారం లభించలేదు.

ఈ వ్యక్తిని ఎవరైనా చూసినట్లయితే లేదా సమాచారం తెలిసినట్లయితే, దయచేసి క్రింద ఇచ్చిన ఫోన్ నంబర్‌కు సమాచారం అందించగలరు.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్:

+91 83742 45567


ఉట్ల రఘుపతి.

ఈ ప్రకటనను ద్వారా త్వరితగతిన మాకు సహాయపడగలరని ఆశిస్తున్నాము.


ధన్యవాదములతో,

భవదీయులు

## డైరీ ఆవిష్కరించిన



క్రైమ్ కౌంటర్ న్యూస్ దినపత్రిక 2026 నూతన సంవత్సర డైరీ ఆవిష్కరించిన సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గారు



క్రైమ్ కౌంటర్ న్యూస్ దినపత్రిక 2026 నూతన సంవత్సర డైరీ ఆవిష్కరించిన హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి చరమందరాజు గారు




క్రైమ్ కౌంటర్ న్యూస్ దినపత్రిక 2026 నూతన సంవత్సర డైరీ ఆవిష్కరించిన గరిడేపల్లి మండల ఎస్ ఐ నరేష్ గారు



క్రైమ్ కౌంటర్ న్యూస్ దినపత్రిక 2026 నూతన సంవత్సర డైరీ ఆవిష్కరించిన నేరేడుచర్ల మండల ఎస్ ఐ రవీందర్ గారు

# సంతోషంగా అభివృద్ధి చెందాలి



విద్యుత్ సంఘాల డైరీల ఆవిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి తెలంగాణ శేఖర్:-

తెలంగాణ ప్రభుత్వంలో పవర్ సెక్టార్ లో పనిచేస్తున్న ఇంజనీర్లు, ఉద్యోగులు అందరికీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం ఉదయం ప్రజాభవన్ లో తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్, 1104 విద్యుత్ సంఘాల డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా విద్యుత్ ఉద్యోగులను ఉద్దేశించి డిప్యూటీ సీఎం ప్రసంగించారు. ప్రజల జీవితాలకు సంబంధించిన వెలుగులు అందించడమే కాకుండా ఉద్యోగుల కుటుంబాలు సంతోషంగా ఉండాలని అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రత్నాకర్ రావు, జనరల్ సెక్రటరీ సదానందం, నాయకులు జనప్రియ వెంకటేశ్వర్లు, సాంబయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు. 1104 యూనియన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.



# భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా



- జాన్ పాక్ షాహిద్ దర్గా ఉర్సు ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు ఏర్పాటు చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

క్రైమ్ కౌంటర్ న్యూస్ పాలకవీడు జనవరి 13

ఈనెల 22,23,24న నిర్వహించే హజ్రత్ జాన్ పాక్ షహీద్ దర్గా ఉర్సు కు సంబంధించి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.

సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జానపాడు లో జరిగే ఉర్సు ముందస్తు ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో మంగళవారం జానపాడు లోని జే పి ఎస్ పంక్షన్ హాల్ లో కలెక్టర్ సమీక్షించారు.

ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ శూన్యపహాడ్ నుండి జానపాడు దర్గా వరకు రోడ్డు గుంటలతో ఉందని ఉత్సవాల్లోపు మరమ్మత్తులు చేపట్టాలని,గొల్లభామ గుట్ట వద్ద లైటింగ్ అలాగే దర్గా పరిసర ప్రాంతాలలో హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా సంబంధిత అధికారులను కలెక్టర్ వెంటనే పనులు చేపట్టాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడు రోజులు పాటు జరిగే ఉర్సు కు లక్షలలో భక్తులు వస్తారు కాబట్టి తగ్గిన ఏర్పాట్లు చేయాలని, భక్తులకు కనబడే విధంగా ధరల పట్టికను అన్నిచోట్ల ప్రదర్శించాలని వక్స్ బోర్డ్ అధికారులను ఆదేశించారు.

జానపాడు దర్గా పరిసర ప్రాంతాలలో రోడ్లు, కాలువలు పరిశుభ్రంగా ఉంచాలని ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు తొలగించాలని, రోడ్లు ఎక్కడైనా గుంటలు ఏర్పడితే వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, అవసరం ఉన్న చోట అప్రోచ్ రోడ్లు నిర్మించాలని, తాగునీరు వసతి ఏర్పాటు చేయాలని,అగ్నిమాపక అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండాలని విద్యుత్తులో అంతరాయం లేకుండా సరఫరా చేయాలని, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, ముఖ్యమైన ప్రాంతాల నుండి ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

పోలీస్ శాఖ వారు భక్తులకి ఎలాంటి ఇబ్బంది కల్గకుండా వాహనాలను పార్కింగ్ చేపించాలని,ట్రాఫిక్ ను, భక్తులను నియంత్రించేందుకు బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసులు, డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లు అనూష,రవితేజ,జిల్లా అధికారులు, సిబ్బంది,తదితరులు హాజరైనారు,

# ఎంత దూరంగా ఉంటే అంత మంచిది



చియా గింజలు పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. అవి బరువు తగ్గడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపర్చడానికి సాయపడతాయి. అందుకే చియా సీడ్స్‌ని చాలా మంది తమ డైట్‌లో భాగం చేసుకుంటున్నారు. అయితే, కొన్ని ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు చియా సీడ్స్ తినకూడదని గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ చెబుతున్నారు. వాళ్లు ఎవరో ఇప్పుడు చుద్దాం. ఈ రోజుల్లో చాలా మంది ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆరోగ్యం కోసం మంచి ఫుడ్‌ని డైట్‌లో భాగం చేసుకుంటున్నారు. ఇక, చియా గింజల్ని సూపర్ ఫుడ్‌గా నిపుణులు అభివర్ణిస్తారు. చూడటానికి చిన్న గింజల్లా కనిపించే వీటిలో ఫైబర్, విటమిన్లు, ప్రోటీన్, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. వీటిని చాలా మంది నానబెట్టి తీసుకుంటారు.

# కల్వకుర్తి ప్రధాన చౌరస్తాలో పార్కింగ్ సమస్యకు పరిష్కారం ఎప్పుడో....?



యదేచ్ఛగా వై ఆర్ ఆర్ కాంప్లెక్స్ ముందున్న ఇరానీ కేఫ్ వద్ద ఇష్టానుసారంగా వాహనాల పార్కింగ్...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి:-

పార్కింగ్ లేనప్పుడు అనుమతులు ఎందుకు దీని వెనకాల ఆంతర్యం ఏమిటి ప్రజలకు ఒక న్యాయం నాయకులకు ఒక న్యాయమా...?

పాదాచారులకు ఇబ్బందికరంగా మారిన మహబూబ్నగర్ చౌరస్తా. నాగర్ కర్నూల్ జిల్లా వెళ్లేందుకు బస్సు వెళ్లే దారి ప్రయాణికులు ప్రయాణించాలి అంటే ఇబ్బందికరంగా ఉంది అనే విషయం తేటతెల్లగా అర్థం అయింది. మహబూబ్ నగర్ వెళ్లాలి అంటే వాహనాదారులైతే మహబూబ్నగర్ చౌరస్తా రోడ్డుకు అడ్డంగా వాహనాలు నిలుపుతుంటారు అది కూడా వై ఆర్ ఆర్ కాంప్లెక్స్ ముందు ఇరానీ కేఫ్ వద్ద పార్కింగ్ స్థలం లేనప్పుడు పర్మిషన్ ఎందుకు ఇచ్చారు ఎవరిచ్చారు అనేది ప్రశ్నగా మిగిలింది. కనీసం పాదాచారులు నడవడానికి కూడా దారి ఇవ్వకపోవడం పాదాచారులు నడిచే దారిలో వాహనాలు నిలపడం దీనివల్ల పాదాచారులు నడవాలి అంటే అటుగా ఇటుగా వచ్చే వాహనాలు తగిలి గతంలో కూడా ప్రమాదాలు జరిగాయి. ఇప్పుడు కూడా జరుగుతున్నాయి జరగరానిది ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు దీనిపై మౌనం ఎందుకు చర్య తీసుకుంటే పోస్టు ఊడుతుందని భయమా లేక ఫోన్ చేసి భయపట్టిస్తారు అని అనుమానమా. ఏది ఏమైనా పాదాచారులకు ఏర్పాటు చేసిన స్థలాల్లో పార్కింగ్ చేయడం చట్ట విరుద్ధం. దీని పై తనికి చేయవలసి పర్మిషన్ ఇచ్చిన కల్వకుర్తి మున్సిపాలిటీ అధికారులద. ట్రాఫిక్ నియమ నిబంధనలు తెలుపవలసిన పోలీసులు ఎక్కడ ఈ పార్కింగ్ సమస్య అరికట్టడానికి రెండే దారులు ఉన్నాయి ఒకటి ఈ ఓటల్ని రోడ్డుపై పెట్టినందుకు హోటల్ అక్కడి నుంచి తొలగించాలి లేదా పార్కింగ్ ఏర్పాటు చేసుకున్న తర్వాతనే పర్మిషన్ ఇవ్వాలి దీనికి బాధ్యత వహించవలసిన అవసరం కల్వకుర్తి ట్రాఫిక్ పోలీసులపై అలాగే కల్వకుర్తి మున్సిపాలిటీ అధికారులపై ఎంతైనా ఉంది. మరి మాకెందుకులే అని వదిలేస్తారా అనేది వేచి చూడవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రధానంగా మహబూబ్నగర్ చౌరస్తాలోనే ఈ హోటల్ ముందు అధిక మొత్తంలో వాహనాలు నిలపడం ఇష్టానుసారంగా హోటల్ సిబ్బంది వ్యవహార శైలి కాస్త దురుసుగానే ఉందని గతంలో కూడా ఎన్నో ఆరోపణలు వచ్చాయి. అనుమతుల సంగతి దేవుడెరుగు కనీసం పార్కింగ్ లేకుండా అనుమతించిన వారిని ఏమనాలి అని కల్వకుర్తి నియోజకవర్గం లోని కల్వకుర్తి పట్టణ ప్రజలు కోడైకొస్తుంది. మరి పార్కింగ్ సమస్య అరికడతారో లేక అధికారులు మౌనం వైస్తారో. వేచి చూడవలసిన అవసరం ఎంతైనా ఉంది అని కల్వకుర్తి పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# టీజీఎస్ఆర్టీసీ కీలక నిర్ణయం..



జనవరి 28 నుండి 31 వరకు జరిగే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర కోసం టీజీఎస్ఆర్టీసీ భారీ ఏర్పాట్లు చేస్తోంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈసారి 3,495 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి ఈ సర్వీసులు అందుబాటులో ఉంటాయి. ముఖ్యంగా.. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నారు. అయితే.. ప్రత్యేక బస్సుల నిర్వహణ దృష్ట్యా సాధారణ ఛార్జీపై 50 శాతం అదనపు మొత్తాన్ని వసూలు చేయనున్నారు. సంక్రాంతి రద్దీ ముగిసిన వెంటనే తెలంగాణ ఆర్టీసీ మరో అతిపెద్ద సవాలుకు సిద్ధమవుతోంది. జనవరి 28 నుండి 31 వరకు జరిగే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర కోసం ఏర్పాట్లు ముమ్మరం చేసింది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి 3,495 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల నుండి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉండటంతో ఆయా మార్గాల్లో అదనపు బస్సులు అందుబాటులో ఉంటాయి. మేడారం వెళ్లే ఆర్డినరీ మరియు ఎక్స్‌ప్రెస్ బస్సులలో కూడా 'మహాలక్ష్మి' పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం వర్తిస్తుందని సంస్థ స్పష్టం చేసింది. అయితే దూర ప్రాంతాల నుండి నడిచే లగ్జరీ బస్సులకు ఇది వర్తించదు.

పండుగలు మరియు జాతరల సమయంలో నడిపే ప్రత్యేక బస్సుల్లో సాధారణ ఛార్జీ కంటే 50 శాతం అదనంగా వసూలు చేసేందుకు ఆర్టీసీకి అనుమతి ఉంది. ఈ నిబంధన మేడారం ప్రత్యేక బస్సులకు వర్తిస్తుంది. ప్రయాణికుల సందేహాల నివృత్తి కోసం 040-69440000, 040-23450033 నంబర్లతో కాల్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఆర్టీసీ తీసుకున్న ఈ ముందస్తు చర్యల వల్ల ప్రయాణికులు గంటల తరబడి వేచి చూడాల్సిన అవసరం లేకుండా సులభంగా తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు.

స్పెషల్ బస్సులు 5,375..

ఇదిలా ఉండగా.. సంక్రాంతి పండుగ రద్దీని తట్టుకునేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TGSRTC) భారీ ఏర్పాట్లు చేసింది. నగరాల నుంచి పల్లెలకు వెళ్లే ప్రయాణికుల కోసం జనవరి 9 నుండి 13వ తేదీ వరకు మొత్తం 5,375 ప్రత్యేక బస్సులను నడిపింది. హైదరాబాద్‌లోని ప్రధాన కూడళ్ల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పక్కా ప్రణాళికతో ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరవేసింది. హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల నుండి బస్సుల రాకపోకలను అధికారులు నిరంతరం పర్యవేక్షించారు. పండుగ ముగిసిన తర్వాత తిరుగు ప్రయాణం అయ్యే వారి కోసం జనవరి 18, 19 తేదీలలో కూడా ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంచనున్నారు.





# అభిషేకాలు, ఆకు పూజలు, అన్నదాన కార్యక్రమం.







చిలుకూరు కాలవొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అభిషేకాలు, ఆకు పూజలు, అన్నదాన కార్యక్రమం.

క్రైం కౌంటర్ న్యూస్ చిలుకూరు, డిసెంబర్ 13 ( గురునాథం జిల్లా ప్రతినిధి.)

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం చిలుకూరు గ్రామంలో కొన్ని శతాబ్దాలుగా కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ది.13-01=2026 న నూతన ఆంగ్ల సంవత్సరంలో జనవరి నెల 2వ మంగళవారం పుష్యమాసంలో 4వ చివరి మంగళవారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ శ్రీ రామ, జయ రామ, జయజయ రామ అంటూ స్మరిస్తూ మొక్కలు తీర్చుకుంటూ, స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, ఆకు పూజలు చేశారు. ఆలయం అర్చకులు ఈరోజు భక్తులు చేత ప్రత్యేకంగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, ఆకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిలుకూరు ఎమ్మార్వో, ఆర్ ఐ, సిబ్బంది మరియు చిలుకూరు గ్రామ సర్పంచ్ శ్రీమతి కొల్లు పుల్లమ్మ నాగయ్య దంపతులు పాల్గొన్నారు. తదనంతరం అన్నదానం ఆలయం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఈరోజు అన్నదానం కార్యక్రమం చేయించిన దాతలు చిలుకూరు వాస్తవ్యులు శ్రీ అలసకాని వెంకటప్రసాద్- విజయలక్ష్మి దంపతులు, కోదాడ వాస్తవ్యులు శ్రీ రావిళ్ళ ఆదిరాఘవులు- అరుణ దంపతులు, దూదియా తండ వాస్తవ్యులు శ్రీ గుగులోతు ధర్మానాయక్-వాలి దంపతులు, కోదాడ వాస్తవ్యులు శ్రీ రామిడి జానకిరాంరెడ్డి-స్వేత, దంపతులు చేయించినారు. అలాగే స్వామి వారి సన్నిధిలో ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో చిలుకూరు వాస్తవ్యులు శ్రీ నర్సింహారావు బృందం వారిచే గారిచే సంగీత భరిత భజన కీర్తనలు పాడుతూ పరవశింప చేసినారు. కొంతమంది భక్తులు ఆర్థిక సహాయం చేసారు. భక్తులకు ఆలయం చైర్మన్, కోడారు వెంకటేశ్వర్లు మరియు కమిటీ సభ్యుల నిర్వహణలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇట్టి అన్నదానం కార్యక్రమంలో ఆలయం ఛైర్మన్ శ్రీ కొడారు వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మాదారపు లక్ష్మయ్య, కట్టెకోల చంద్రయ్య, చలమయ్య గారి శ్రీను, బొబ్బా సమ్మిరెడ్డి, గోపయ్య, వీరభద్రం, రోజా భవానీ, లక్ష్మీ లావణ్య మంగమ్మ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

తదుపరి ఆలయం సంప్రదాయం ప్రకారం అన్నదానం చేయించిన భక్తులకు స్వామి వారి దివ్య ఆశీస్సులతో, ఇట్టి కార్యక్రమంలో ఆలయం ఛైర్మన్ కమిటీ సభ్యులు , గ్రామస్తులు, కోదాడ, హుజూర్ నగర్, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకుని అన్న ప్రసాదం స్వీకరించారు.

# ఏ ఐ ఎస్ ఎస్ డి క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన చేసిన ఎమ్మెల్యే.



- శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్..
- దళితరత్న డా.బుర్రి వెంకన్న.
- రాష్ట్ర ఉపాధ్యక్షులు- ఏ.ఐ.ఎస్.ఎస్.డి- తెలంగాణ రాష్ట్రం

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి నల్గొండ జిల్లా:-

ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ 2026 క్యాలెండర్ ను స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, దళిత రత్న డా.బుర్రి వెంకన్న చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెనావత్ బాలు నాయక్, దళితరత్న డా.బుర్రి వెంకన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ 1927 లో మార్చ్ 13న భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్వీయ హస్తాలతో ఆవిష్కరించిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ కులమత వర్గాలకు అతీతంగా యువకులు, మహిళలూ, ప్రజల్లో సామాజిక చైతన్యం నింపి వారి సమగ్ర అభివృద్ధికై పాటుపడాలన్న తపనతో ఈ సంఘం ఏర్పరచడం జరిగిందన్నారు. ఈ సంఘం ఏర్పడి 99 ఏళ్లుగా ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దళిత రత్న డాక్టర్ బుర్రి వెంకన్న. దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ జిల్లా రాములు. నియోజకవర్గ ఉపాధ్యక్షులు అన్యపాక సంజీవ కొండమల్లేపల్లి మండల కన్వీనర్ మేదరి ప్రసాద్ కరాటే సురేష్ తదితర దళ్. సభ్యులు పాల్గొన్నారు.

# జిఎఫ్ఎల్ఎన్ తో భాషా నైపుణ్యాల పెంపు: ఎంఈవో






కంభం: గ్యారెంటీడ్ లిటరసీ అండ్ న్యూమరసి కార్యచరణ ప్రణాళికలతో విద్యార్థులలో భాషా నైపుణ్యాలు, గణిత సామర్థ్యాలను పెంపొందిస్తున్నట్లు ఎంఈవోలు అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు తెలిపారు. బుధవారం మండలంలోని గోవిందాపురం ప్రాథమిక పాఠశాలను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో జి ఎఫ్ఎల్ఎన్ కార్యచరణ ప్రణాళికలను, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు కె.కృష్ణయ్య చొరవతో పాఠశాల నూతన శోభను సంతరించుకుందంటూ ఆయనను శాలువాతో సన్మానించారు. వంట నిర్వాహకురాలు కమలమ్మ సేవలను గుర్తుచేస్తూ ఆమెను సైతం సన్మానించారు. కార్యక్రమంలో సిఆర్పి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# సిడ్నీ టెస్టులో ఇంగ్లండ్‌కు ఎదురుదెబ్బ..




యాషెస్ సిరీస్ చివరి టెస్టులో ఇంగ్లండ్‌కు ఊహించని షాక్ తగిలింది. కెప్టెన్ బెన్ స్టోక్స్ గాయంతో మైదానం వీడటంతో జట్టులో ఆందోళన నెలకొంది. ఇప్పటికే సిరీస్‌లో వెనుకబడిన ఇంగ్లండ్‌కు ఇది పెద్ద ఎదురుదెబ్బ. గాయం తీవ్రతపై వైద్య పరీక్షలు జరుగుతున్నాయి. రెండో ఇన్నింగ్స్‌లో స్టోక్స్ బ్యాటింగ్‌కు వచ్చే అవకాశం ఉన్నా, జట్టు పరిస్థితి క్లిష్టంగా మారింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా ఆధిక్యం సాధించగా, రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 55 ఓవర్లకు 228/5తో ఉంది. సిడ్నీ వేదికగా జరుగుతున్న యాషెస్ సిరీస్ ఆఖరి టెస్టులో ఇంగ్లండ్‌కు ఎదురుదెబ్బ తగిలింది. నాలుగో రోజు ఉదయ సెషన్‌లో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ గాయంతో మైదానం విడిచిపెట్టాడు. దాంతో ఇంగ్లండ్ డ్రెస్సింగ్ రూమ్‌లో ఆందోళన మొదలైంది. డ్రా దిశగా సాగుతుంది అనుకున్న టెస్టు ఇప్పుడు ఓడిపోయే పరిస్థితి వచ్చింది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 127వ ఓవర్ వేస్తున్న సమయంలో స్టోక్స్ అసౌకర్యానికి గురయ్యాడు. కొంతసేపు నడవలేని స్థితిలో కనిపించిన స్టోక్స్, చివరకు మైదానం విడిచిపెట్టాడు. ఈ విషయంపై ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) స్పందించింది. స్టోక్స్‌కు రైట్ అడక్టర్ మసిల్ స్ట్రెయిన్ ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తూ, ప్రస్తుతం అతడిని వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. సిరీస్‌లో ఇప్పటికే 3 - 1తో వెనుకబడ్డ ఇంగ్లండ్, సిడ్నీ టెస్టులోనూ వెనుకంజలోనే ఉంది. ఈ సమయంలో కెప్టెన్ ఫిట్‌నెస్ ఇంగ్లండ్‌కు కీలక అంశంగా మారింది. అయితే గాయం ఉన్నప్పటికీ, రెండో ఇన్నింగ్స్‌లో స్టోక్స్ బ్యాటింగ్‌కు వచ్చే అవకాశం ఉందని బోర్డు వర్గాలు స్పష్టం చేశాయి. ఈ యాషెస్ సిరీస్ మొత్తంలోనే గాయాలు ఇంగ్లండ్‌ను తీవ్రంగా వెంటాడుతున్నాయి. మార్క్ వుడ్ బ్రిస్బేన్ టెస్ట్ తర్వాత, జోఫ్రా ఆర్చర్ అడిలైడ్ టెస్ట్ తర్వాత సిరీస్‌కు దూరమయ్యారు.

# ముదురుతున్న ఇండియా-బంగ్లా క్రికెట్ వివాదం..



బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ (బీపీఎల్) నుంచి భారత స్పోర్ట్స్ ప్రెజెంటర్ రిధిమా పాఠక్ స్వచ్ఛందంగా తప్పుకున్నట్లు స్పష్టం చేశారు. భారత్ - బంగ్లాదేశ్ మధ్య రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. అయితే బంగ్లా మీడియా మాత్రం ఆమెను తొలగించారనే వార్తలు వెలువరిస్తోంది. బీసీసీఐ ఆదేశాలతో ముస్తాఫిజూర్ రహ్మాన్‌ను విడుదల చేయడం, ఐపీఎల్ ప్రసారాలపై నిషేధం వంటి పరిణామాల మధ్య ఈ వార్తలు వెలువడ్డాయి. ఈ వివాదం క్రీడా రంగంపై ప్రభావం చూపుతోంది. భారత్- బంగ్లాదేశ్ మధ్య క్రికెట్ సంబంధాలు రోజురోజుకూ మరింత ఉద్రిక్తంగా మారుతున్నాయి. ఇలాంటి సమయంలో బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ (బీపీఎల్) నుంచి భారత స్పోర్ట్స్ ప్రెజెంటర్ రిధిమా


# న్యూజిలాండ్ సిరీస్‌కు శ్రేయాస్ అయ్యర్ ఫుల్ ఫిట్..




గాయం నుంచి కోలుకున్న టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు.. ఫిట్‌నెస్ క్లియరెన్స్ పొందాడు. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్ స్వయంగా ఈ విషయాన్ని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌కు తెలియజేసినట్లు సమాచారం. దీంతో అయ్యర్ జనవరి 11 నుంచి ప్రారంభమయ్యే సిరీస్‌కు శ్రేయాస్ సిద్ధంగా ఉన్నాడు. అయితే అయ్యర్ ఫిట్‌నెస్ సాధించకపోతే రుతురాజ్ గైక్వాడ్‌ను తీసుకోవాలనుకున్నా.. తాజా పరిణామం వల్ల ఛాన్స్ మిస్ అయ్యాడు. టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో గాయపడిన విషయంతో తెలిసిందే. దీంతో అతడు బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చేరాడు. ఫిట్‌నెస్ సాధించి త్వరగానే బయటకు వస్తాడనుకున్నా.. గాయం తీవ్రతతో అది జరగలేదు. ఈ నేపథ్యంలో ఇంకా ఒక మ్యాచ్ సిములేషన్ మిగిలి ఉండగానే న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌కు శ్రేయాస్ అయ్యర్‌ను ఎంపిక చేసింది బీసీసీఐ. అయితే తమ ఫిట్‌నెస్ క్లియరెన్స్‌కు అనుగుణంగా అయ్యర్ ఎంపిక ఉంటుందని బీసీసీఐ అప్పుడు పేర్కొంది. దాని ప్రకారమే తాజాగా ఈ స్టార్ బ్యాటర్ ఫిట్‌నెస్ క్లియరెన్స్ పొందాడు. అతను పూర్తి ఫిట్‌గా ఉండి ఆడటానికి సిద్ధంగా ఉన్నాడు. ఈ మేరకు బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) హెడ్ వీవీఎస్ లక్ష్మణ్ స్వయంగా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌కు లేఖ రాసినట్లు.. శ్రేయాస్ అయ్యర్ ఫిట్‌నెస్ క్లియరెన్స్ గురించి తెలియజేసినట్లు సమాచారం. కాగా, బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి శ్రేయాస్ అయ్యర్‌కు ఫిట్‌నెస్ క్లియరెన్స్ వచ్చిన నేపథ్యంలో.. ఈ స్టార్ బ్యాటర్ జనవరి 11వ తేదీ నుంచి ప్రారంభం కానున్న న్యూజిలాండ్‌తో జరగబోయే వన్డే సిరీస్‌లో పాల్గొనడానికి అనుమతి పొందినట్లు సమాచారం.కాగా, శ్రేయాస్ అయ్యర్ గాయం నుంచి కోలుకుంటున్న సమయంలో.. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ కోసం భారత జట్టు ప్లేయింగ్ ఎలెవన్‌లో రుతురాజ్ గైక్వాడ్ పేరును అనుకుంది బీసీసీఐ. అయ్యర్ ఫిట్‌నెస్ సాధించకపోతే రుతురాజ్‌ను ఆడించాలని అనుకున్నారు. అయితే అయ్యర్ జట్టులోకి తిరిగి రావడంతో.. తుది జట్టులో గైక్వాడ్ ఉండే అవకాశం లేదు. దక్షిణాఫ్రికా సిరీస్‌లో రాణించినప్పటికీ ఆ బ్యాటర్ ఛాన్స్ మిస్ అయ్యాడు. దీంతో శ్రేయాస్ అయ్యర్ 4వ స్థానంలో బరిలోకి దిగే అవకాశం ఉంది. ఇటీవల ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా శ్రేయాస్ అయ్యర్ తీవ్రంగా గాయపడ్డాడు. క్యాచ్ పట్టే ప్రయత్నంలో అయ్యర్ పొత్తికడుపు భాగంలో గాయం అయింది. దీంతో అతడి స్ప్లీన్ (ప్లీహం) చీలికకు గురై.. అంతర్గత రక్తస్రావం జరిగింది. దీంతో వెంటనే అతడిని సిడ్నీలోని ఆసుపత్రికి తీసుకువెళ్లి ఐసీయూలో చికిత్స అందించారు. ఆ తర్వాత బెంగళూరులో ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చేరాడు.

**న్యూజిలాండ్ వన్డే సిరీస్ టీమిండియా జట్టు (అంచనా) :**
రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), విరాట్ కోహ్లి, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, నితీశ్ రెడ్డి, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్

# గంభీర్‌పై తొందరపాటు నిర్ణయం వద్దు!



టీమిండియాలో స్ప్లిట్ కోచింగ్ అవసరమనే చర్చపై మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ స్పందించాడు. గౌతమ్

# మళ్లీ సెంచరీ బాదిన టీనేజ్ సెన్సేషన్..




విజయ్ హజారే ట్రోఫీ, అండర్ 19 ఆసియా కప్‌లలో అదరగొట్టిన వైభవ్ సూర్యవంశీ.. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న యూత్ వన్డే సిరీస్‌లోనూ అద్భుత ప్రదర్శన చేస్తున్నాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మూడో మ్యాచ్‌లో 9 ఫోర్లు, 10 సిక్సులతో సెంచరీ (127) బాదాడు. అంతకుముందు జరిగిన రెండో వన్డేలోనూ


# జిఎఫ్ఎల్ఎన్ తో భాషా నైపుణ్యాల పెంపు: ఎంఈవో






కంభం: గ్యారెంటీడ్ లిటరసీ అండ్ న్యూమరసి కార్యచరణ ప్రణాళికలతో విద్యార్థులలో భాషా నైపుణ్యాలు, గణిత సామర్థ్యాలను పెంపొందిస్తున్నట్లు ఎంఈవోలు అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు తెలిపారు. బుధవారం మండలంలోని గోవిందాపురం ప్రాథమిక పాఠశాలను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో జి ఎఫ్ఎల్ఎన్ కార్యచరణ ప్రణాళికలను, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు కె.కృష్ణయ్య చొరవతో పాఠశాల నూతన శోభను సంతరించుకుందంటూ ఆయనను శాలువాతో సన్మానించారు. వంట నిర్వాహకురాలు కమలమ్మ సేవలను గుర్తుచేస్తూ ఆమెను సైతం సన్మానించారు. కార్యక్రమంలో సిఆర్పి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# సిడ్నీ టెస్టులో ఇంగ్లండ్‌కు

# న్యూజిలాండ్ సిరీస్‌కు శ్రేయాస్ అయ్యర్ ఫుల్ ఫిట్..



గాయం నుంచి కోలుకున్న టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు.. ఫిట్‌నెస్ క్లియరెన్స్ పొందాడు. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్ స్వయంగా ఈ విషయాన్ని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌కు తెలియజేసినట్లు సమాచారం. దీంతో అయ్యర్ జనవరి 11 నుంచి ప్రారంభమయ్యే సిరీస్‌కు శ్రేయాస్ సిద్ధంగా ఉన్నాడు. అయితే అయ్యర్ ఫిట్‌నెస్ సాధించకపోతే

ప్రారంభం కానున్న న్యూజిలాండ్‌తో జరగబోయే వన్డే సిరీస్‌లో పాల్గొనడానికి అనుమతి పొందినట్లు సమాచారం.కాగా, శ్రేయాస్ అయ్యర్ గాయం నుంచి కోలుకుంటున్న సమయంలో.. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ కోసం భారత జట్టు ప్లేయింగ్ ఎలెవన్‌లో రుతురాజ్ గైక్వాడ్ పేరును అనుకుంది బీసీసీఐ. అయ్యర్ ఫిట్‌నెస్ సాధించకపోతే రుతురాజ్‌ను ఆడించాలని అనుకున్నారు. అయితే అయ్యర్ జట్టులోకి తిరిగి




## ఇద్దరు భామల మధ్య నలిగిపోయిన రవితేజ..




మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో వస్తున్న 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సినిమా ట్రైలర్ విడుదలైంది. ఇద్దరు హీరోయిన్ల మధ్య నలిగిపోతూ, తనదైన కామెడీతో రవితేజ అలరించారు. సంక్రాంతికి రానున్న ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్, ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించేలా ఉందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. మాస్ సినిమాలతో అలరించిన రవితేజ, ఈసారి ఫ్యామిలీ ఆడియన్స్ ని ఆకట్టుకోవడానికి సిద్ధమయ్యారు. రవితేజ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిషోర్ తిరుమల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతీ హీరోయిన్లుగా నటిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 13న ఈ సినిమాని థియేటర్లలో రిలీజ్ చేయనున్నారు. ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా ట్రైలర్ ను లాంచ్ చేశారు.ఇందులో ఇద్దరు భామల మధ్య నలిగిపోయే వ్యక్తిగా రవితేజ తన మార్క్ కామెడీతో అలరించారు. గత కొంతకాలంగా మాస్ సినిమాలు చేసిన రవితేజ.. ఈసారి ఫ్యామిలీ ఆడియన్స్ ని ఆకట్టుకోడానికి పక్కా ఫ్యామిలీ ఎంటర్టైనర్ తో రాబోతున్నట్లు ట్రైలర్ తో క్లారిటీ ఇచ్చారు.

## పెళ్లి తర్వాత సమంత కొత్త సినిమా..



నటి పూనమ్ కౌర్ ఇటీవల ఓ యూట్యూబ్ ఛానల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూతో మరోసారి వార్తల్లో నిలిచారు. తన వివాదాల గురించి, ఇండస్ట్రీలో జరుగుతున్న విషయాల గురించి ఆమె షాకింగ్ విషయాలను బయటపెట్టారు. ఒక హీరోయిన్ మోజులో పడి టాలీవుడ్ దర్శకుడు ఒకరు తన భార్యను తీవ్రంగా కొట్టాడని, దాంతో ఆమె కోమాలోకి వెళ్లిందని సంచలన ఆరోపణలు చేశారు. ఈ ఘటన తెలుగు ఫిలిం ఇండస్ట్రీలోనే జరిగిందని, ఆ డైరెక్టర్ జీవితాన్ని కాపాడటానికి ఆయన భార్య జరిగిన దారుణాన్ని ఎవరికీ చెప్పలేదని తెలిపారు. నటి పూనమ్ కౌర్ తెలుగు తెరపై కనిపించి చాలా కాలమైంది. చివరగా ఆమె 2022లో 'నాతిచరామి' అనే సినిమా చేసింది. అది అసలు ఎప్పుడు వచ్చిందో జనాలకు తెలియకుండానే వెళ్లిపోయింది. సినిమాలు చేయకపోయినా, సోషల్ మీడియా పోస్టులతో పూనమ్ వార్తల్లో నిలుస్తూనే ఉంటారు. మహిళల సమస్యలు, సామాజిక అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తుంటారు. అప్పుడప్పుడు పరోక్షంగా ఎవరినో ఒకరిని టార్గెట్ చేస్తున్నట్లుగా ట్వీట్లు చేస్తూ వివాదం రేపుతుంటారు. అయితే రీసెంట్ గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూ కారణంగా మరోసారి పూనమ్ వార్తల్లో నిలిచారు.ఇటీవల పూనమ్ కౌర్ ట్వీట్ చేస్తూ.. "నువ్వు సొంతిల్లు కట్టుకోడానికి వేరేవాళ్ల కొంపని కూల్చేశావు. బాధాకరం. బాగా చదువుకున్న, సాధికారత కలిగిన ఆ నార్సిసిస్టిక్ మహిళ పెయిడ్ పిఆర్ క్యాంపెయిన్‌లతో కీర్తింపబడుతోంది. డబ్బులు ఉంటే బలహీనమైన, నిరాశలో ఉన్న పురుషులను కొనుగోలు చెయ్యొచ్చు" అని ఎక్స్ లో పోస్ట్ పెడుతూ హార్ట్ బ్రేక్ ఎమోజీని జోడించారు. పూనమ్ ఈ ట్వీట్‌లో ఎవరి పేరూ ప్రస్తావించనప్పటికీ, సరిగ్గా సమంత రూత్ ప్రభు – రాజ్ నిడిమోరు పెళ్లి చేసుకున్న టైంలో పోస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. సమంతని ఉద్దేశించే ఈ కామెంట్స్ చేసిందని నెటిజన్లు అభిప్రాయపడ్డారు. దీనిపై పూనమ్ స్పందించారు. పూనమ్ కౌర్ ఓ యూట్యూబ్ ఛానల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ ట్వీట్ గురించి యాంకర్ ప్రస్తావించగా.. దాని వెనుక ఉన్న అసలు విషయాన్ని బయటపెట్టారు. ఒక హీరోయిన్ మోజులో పడి ఓ డైరెక్టర్ తన భార్యని కొడితే ఆమె కోమాలోకి వెళ్లిందని సంచలన ఆరోపణలు చేశారు. "నాకు నిజంగా ఏదైనా మనసుకి తగిలితే దానిపై ట్వీట్ చేస్తాను. నేనేదో ఊరికే సరదాగా అలాంటి పోస్టులు పెట్టను. నాకు హార్ట్‌కు టచ్ అయితేనే మాట్లాడతాను. మీకు తెలుసా.. ఒక హీరోయిన్ కోసం ఓ డైరెక్టర్ తన వైఫ్ ని చిత్రహింసలకు గురి చేశాడు. అతడు తీవ్రంగా కొట్టడంతో ఆమె కోమాలోకి వెళ్లింది. ఇది మన తెలుగు ఫిలిం ఇండస్ట్రీలోనే జరిగింది" అని పూనమ్ అన్నారు.

## హీరోయిన్‌గా ఐశ్వర్యరాయ్, ఏఆర్ రెహమాన్ మ్యూజిక్..





జుఒమెగాస్టార్ చిరంజీవి ఉ దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో రాబోతున్న 'మెగా 158'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. రస్టిక్ మాస్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని ఖఇచీ ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మించనుంది. ఈ సినిమాలో చిరంజీవి తండ్రి పాత్రలో కనిపిస్తారనే టాక్ ఉంది. అలాగే ఆస్కార్ అవార్డు గ్రహీత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తారని రూమర్లు వినిపిస్తున్నాయి. మరోవైపు ఐశ్వర్య రాయ్, మోహన్ లాల్ కీలక పాత్రల్లో కనిపించవచ్చన్న ప్రచారం జోరుగా సాగుతోంది. కథలో మార్పులు చేస్తూ సినిమాను కొత్త కాన్సెప్ట్‌తో రూపొందిస్తున్నారని సమాచారం. వరుస సినిమాలతో బిజీగా కొనసాగుతోన్న మెగాస్టార్ చిరంజీవి మరో భారీ ప్రాజెక్ట్‌కు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న 'మన శంకర వరప్రసాద్ గారు' తర్వాత, దర్శకుడు బాబీ కొల్లితో కలిసి చేయనున్న 158వ సినిమా (వర్కింగ్ టైటిల్స్: పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. రస్టిక్ మాస్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని బ్యానర్‌పై వెంకట్ కె. నారాయణ, లోహిత్ భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నారు. ఇప్పటికే విడుదలైన కాన్సెప్ట్ పోస్టర్ మెగాస్టార్ మాస్ ఇమేజ్‌ను మరో లెవల్‌లో చూపిస్తుందన్న హైప్‌ను క్రియేట్ చేసింది. టెక్నికల్ టీమ్ విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మాలీవుడ్ టాప్ డీఓపీ నిమిష్ రవి సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టనున్నారని సమాచారం. ఆయన 'కురుప్', 'కింగ్ ఆఫ్ కొత్త', 'లక్కీ భాస్కర్' వంటి చిత్రాలకు పనిచేసిన అనుభవం ఈ సినిమాకు ప్లస్ అవుతుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ సినిమా విషయంలో క్యాస్టింగ్ గురించి కూడా ఆసక్తికరమైన టాక్స్ వినిపిస్తున్నాయి. చిరంజీవి సరసన హీరోయిన్ ఎవరు అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే మెగాస్టార్‌కు కూతురు పాత్రలో ఓ యంగ్ అప్‌కమింగ్ హీరోయిన్‌ను ఎంపిక చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో మరో పెద్ద వార్త కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బాలీవుడ్ బ్యూటీ, మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్య రాయ్ కీలక పాత్రలో నటించనున్నారనే టాక్ హాట్ టాపిక్‌గా మారింది. ఆమె హీరోయిన్‌గా నటిస్తారా? లేక అతిథి పాత్రలో కనిపిస్తారా? అన్నది ఇంకా తెలియాల్సి ఉంది. అయితే చిరంజీవిఉఐశ్వర్య రాయ్ కాంబినేషన్ అనగానే అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపవుతోంది. ఇక మ్యూజిక్ డైరెక్టర్ విషయంలోనూ రూమర్లు జోరుగా వినిపిస్తున్నాయి. ఆస్కార్ అవార్డు గ్రహీత ఏ.ఆర్. రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందించనున్నారని ప్రచారం జరుగుతోంది. జనవరి 6న ఏఆర్ రెహమాన్ పుట్టినరోజు సందర్భంగా ఈ వార్త మరింత వైరల్ అయింది. ఇప్పటికే ఆయన రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాకు సంగీతం అందిస్తున్న నేపథ్యంలో, చిరంజీవిఉబాబీ సినిమాకు కూడా రెహమాన్ ఎంపిక అవుతారన్న అంచనాలు పెరిగాయి. అయితే ఈ విషయంలో అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ సినిమాలో మరో స్టార్ హీరో ఉంటాడన్న టాక్ కూడా చాలా కాలంగా నడుస్తోంది. మొదట తమిళ స్టార్ కార్తీ పేరు వినిపించగా, ఆ తర్వాత మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ కీలక పాత్రలో నటించనున్నారన్న వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. మోహన్ లాల్ ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్న లేటెస్ట్ టాక్ నిజమైతే, చిరంజీవిఉమోహన్ లాల్‌ను ఒకే ఫ్రేమ్‌లో చూడటం అభిమానులకు పెద్ద కంటి పండుగగా మారనుంది. అలాగే బాలీవుడ్ దర్శకుడు, నటుడు అనురాగ్ కశ్యప్ కూడా ఈ చిత్రంలో భాగం అవుతారని ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉండగా, సినిమా కథ విషయంలోనూ కొత్త రూమర్లు వినిపిస్తున్నాయి. మొదట అనుకున్న కథకు దగ్గరగా ఇటీవలే మరో సినిమా రావడంతో, అదే తరహా కథను రిపీట్ చేయకూడదన్న ఆలోచనతో బాబీ పూర్తిగా కొత్త కాన్సెప్ట్‌ను సిద్ధం చేస్తున్నారని సమాచారం. అందుకే 'మెగా 158' కథలో కొన్ని కీలక మార్పులు చేస్తున్నారని టాక్. మాస్‌తో పాటు బలమైన ఎమోషన్ ఉండేలా, చిరంజీవిని ఇప్పటివరకు చూడని కొత్త షేడ్‌లో చూపించడమే లక్ష్యంగా ఈ సినిమా డిజైన్ అవుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇవన్నీ నిజమైతే, చిరంజీవి కెరీర్‌లో మరో మైలురాయిగా ఈ సినిమా నిలిచే అవకాశం ఉందన్న అంచనాలు బలంగా వినిపిస్తున్నాయి.

## పెళ్లి తర్వాత సమంత కొత్త సినిమా..






స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు నటిస్తున్న క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ మా ఇంటి బంగారం మళ్లీ వార్తల్లో నిలిచింది. దర్శకురాలు నందినీ రెడ్డి తెరకెక్కిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన కొత్త పోస్టర్‌ను సమంత విడుదల చేయగా, సినిమాపై అంచనాలు పెరిగాయి. పవర్‌ఫుల్ లుక్‌లో సమంత కనిపించడం అభిమానులను ఆకట్టుకుంది. జనవరి 9న ఉదయం 10 గంటలకు టీజర్ విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. సమంత స్వయంగా నిర్మిస్తున్న ఈ సినిమా ఆమె కెరీర్‌లో ప్రత్యేకమైన ప్రాజెక్ట్‌గా నిలవనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. టాలీవుడ్‌లో అగ్ర కథానాయికగా తనదైన గుర్తింపు సంపాదించిన సమంత, సినిమాలు మాత్రమే కాకుండా వెబ్ సిరీస్‌లు, పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లతో దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకుంది. 'ఫ్యామిలీ మ్యాన్ 2', 'సిటాడెల్: హనీ బన్నీ' వంటి వెబ్ సిరీస్‌లతో బాలీవుడ్, ఓటీటీ మార్కెట్‌లోనూ తన స్థాయిని చాటుకుంది. ఇదే సమయంలో వ్యక్తిగత జీవితంలోనూ కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిన సమంతపై ఇటీవల రెండో పెళ్లి అంశానికి సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి. అయితే ఆమె వ్యక్తిగత జీవితం కన్నా ప్రొఫెషనల్ కెరీర్‌పైనే అభిమానుల దృష్టి ఎక్కువగా ఉంది. ఇప్పటికే నిర్మాతగా కూడా అడుగులు వేసిన సమంత, తన సినిమాల ఎంపికలో చాలా జాగ్రత్తగా ముందుకు సాగుతున్నారు. తెలుగులో ఇటీవల 'శుభం' సినిమాలో చిన్న క్యామియోతో కనిపించిన ఆమె నుంచి పూర్తి స్థాయి థియేట్రికల్ సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆ నిరీక్షణకు తెర దించుతూ సమంత నటిస్తున్న క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ మా ఇంటి బంగారం ఇప్పుడు మళ్లీ వార్తల్లో నిలిచింది. ఈ సినిమాకు సంబంధించిన తాజా పోస్టర్‌ను సమంత స్వయంగా విడుదల చేయడంతో అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపైంది. నందినీ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'మా ఇంటి బంగారం' సమంతఉనందినీ రెడ్డి కాంబినేషన్‌లో మూడో చిత్రం కావడం విశేషం. 'ఓ బేబీ' తర్వాత ఈ జోడీ నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. తాజా మాస్ పోస్టర్‌లో సమంత పవర్‌ఫుల్, ఇంటెన్స్ లుక్‌లో కనిపించడంతో ఈసారి ఆమె పూర్తిగా భిన్నమైన పాత్రలో కనిపించనున్నట్లు స్పష్టమవుతోంది. ఇప్పటివరకు చేసిన పాత్రలకు పూర్తి విరుద్ధంగా, ఈ సినిమాలో క్రైమ్ యాక్షన్ నేపథ్యంలోని పాత్రలో సమంత కనిపించబోతున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా జనవరి 9న ఉదయం 10 గంటలకు ఈ సినిమా టీజర్ విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. "మీరు చూస్తా ఉండండి.. మా ఇంటి బంగారం మీ అందరితో కలిసిపోతుంది" అనే క్యాప్షన్‌తో సమంత ఈ పోస్టర్‌ను షేర్ చేయగా, అభిమానులు 'క్వీన్ ఈజ్ బ్యాక్' అంటూ కామెంట్స్ చేస్తున్నారు. చాలా కాలంగా ఎలాంటి అప్‌డేట్స్ లేకపోవడంతో ఈ సినిమా ఆగిపోయిందేమోనని అనుకున్న అభిమానులకు ఈ పోస్టర్ సాలిడ్ రిలీఫ్ ఇచ్చింది.

## తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట...






సంక్రాంతికి విడుదలయ్యే తెలుగు సినిమాలకు తెలంగాణ హైకోర్టు భారీ ఊరట కల్పించింది. టికెట్ ధరలు పెంచడానికి వీల్లేదంటూ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులు ప్రస్తుతం విడుదలవుతున్న చిత్రాలకు వర్తించవని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో రాజాసాబ్, మన శంకర వరప్రసాద్ గారు చిత్రాల నిర్మాతలు టికెట్ ధరల పెంపు, ప్రీమియర్ షోల అనుమతుల కోసం దరఖాస్తులు చేసుకునే వెసులుబాటు కలిగింది. హైకోర్టు నిర్ణయంతో సంక్రాంతి బాక్సాఫీస్‌పై సానుకూల ప్రభావం పడే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. సంక్రాంతి కానుకగా విడుదలకు సిద్ధమవుతున్న భారీ తెలుగు చిత్రాలకు తెలంగాణ హైకోర్టు తాజా ఆదేశాలతో భారీ ఊరట లభించింది. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల అంశంపై గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పు అన్ని సినిమాలకు వర్తించదని స్పష్టం చేస్తూ, ఆ ఉత్తర్వులను కేవలం 'పుష్ప 2', 'ఓజీ', 'గేమ్ ఛేంజర్', 'అఖండ 2' చిత్రాలకే పరిమితం చేస్తూ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. దీంతో సంక్రాంతి బరిలో ఉన్న ది రాజా సాబ్ , మన శంకర వరప్రసాద్ గారు చిత్రాల నిర్మాతలకు న్యాయపరమైన ఊరట లభించినట్లైంది. ఈ నిర్ణయంతో ఈ సినిమాలు టికెట్ ధరల పెంపు, ప్రీమియర్ షోల అనుమతుల కోసం మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం ఏర్పడింది. టికెట్ ధరలు పెంచడానికి వీల్లేదంటూ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులు తమకు తీవ్ర నష్టాన్ని కలిగించేలా ఉన్నాయని పేర్కొంటూ 'ది రాజా సాబ్', 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రాల నిర్మాతలు ఇటీవల హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఆ ఉత్తర్వులను సవాల్ చేస్తూ డివిజన్ బెంచ్ ముందు వేర్వేరుగా అప్పీలు దాఖలు చేశారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన సినిమాలను సాధారణ టికెట్ ధరలతోనే విడుదల చేస్తే పెట్టుబడులు తిరిగి రాబట్టడం కష్టమని నిర్మాతల వాదన. అందుకే టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల నిర్వహణకు అనుమతి ఇవ్వాలని వారు కోరారు. న్యాయస్థానంలో జరిగిన విచారణ సందర్భంగా నిర్మాతల తరపు న్యాయవాదులు కీలక వాదనలు వినిపించారు. ఇప్పటికే టికెట్ ధరల పెంపు, అదనపు షోల అనుమతుల కోసం రాష్ట్ర హోంశాఖ కార్యదర్శికి దరఖాస్తు చేసుకున్నామని, ఆ దరఖాస్తులను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. అలాగే సినిమా విడుదల తేదీలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఈ పిటిషన్లను అత్యవసరంగా విచారించాలని విజ్ఞప్తి చేశారు. అయితే అత్యవసర విచారణ అవసరం లేదని కోర్టు స్పష్టం చేస్తూ, బుధవారం పూర్తి స్థాయిలో విచారణ జరిపింది.విచారణ అనంతరం హైకోర్టు ఇచ్చిన తాజా ఆదేశాలతో పరిస్థితి మారిపోయింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన టికెట్ ధరలపై ఆంక్షలు అన్ని సినిమాలకు వర్తించవని, అవి ఇప్పటికే పేర్కొన్న కొన్ని చిత్రాలకు మాత్రమే పరిమితమని న్యాయస్థానం తేల్చి చెప్పింది. దీని ద్వారా 'ది రాజా సాబ్', 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రాలకు టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల విషయంలో అడ్డంకులు తొలగినట్లయ్యాయి.

Printed, Published, Edited and Owned by Darsanam Chinnaiah Printed at Gk Printers Old Town Kurnool district Andhra Pradesh Published From D-No- 7-37-106/1 Old Sundipenta Srisailam Project Nandyal district Andhra Pradesh, "RNI/AP/TEL 16361/2023(TC) Email:adhunikandhra@gmail.com, Mobile: 9492611573.